# తీరా చూస్తే కల.

వసంతకాలమున లేమావిచిగుళ్ల సొంపుదలిర్ప, పుల్గులు కిలకిలారవంబుల తమ గూండ్ల జేరుచుండ, తమశ్రమలుబాయ పనులు నెరవేర్చుకొని హాయిగ బాటసారు లిండ్లకు జేరుచుండ, కడుపార పసరమేసి కూసలు వెంబడివచ్చుచుండ యిండ్లకు పశువులుఁ జేరుచుండ, పగులు జూచి తమ్ముఁ బక్కన నవ్విపోవుదురను భీతిని భర్తసేవలుఁ జేయ సతిపత్రితలు తమతమ కేళీగృహంబుల కేగుచుండ, మాకేల యీజవ్వనము అడవిఁబూచిన పుష్పముఁ జేయనెంచితివా యని విధాతను నిందించుచూ ప్రకృతిని తిట్టుచూ విరహిణులు వాపోవుచుండ, ప్రపంచార్ధికము చూడజాలక దివాకరుడు పశ్చిమశైలపాతంబున గ్రుంకుచుండ, అయ్యో! నాథా! మిమ్ముఁబాసి యరనిమున నోర్వగలమా యని సూర్యకాంత సుమంబులు విచారమున మునుంగుచుండ, గోజ్జంగి, మల్లె, మొల్ల, చంపక మొదలుగాగల వినోద పూలచెట్లచే నలరారుచు పిల్లతెమ్మెరలకు తమ సౌరభముచె స్వాగతంబిడుచుండ అనేక జలయంత్ర శిలావిగ్రహములచే నలరారి ప్రపంచ చిత్రములలో అగ్రసవాధిపత్యమువహించిన ఉపవనమును నొక్కసారి తిలకింతమా! రరడు? మీరు వలదుందుము నేనొంటరిగానే పోవుదును. పార్వతీసహితంగా కైలాసపర్వతముపై నందిపై అమితానందమున నోలలాడు శ్రీపరమేశ్వరుని శిరస్సున నధిష్ఠించియున్న లక్ష్మీసోదరునికి సారంగచిహ్నమున్నా, కృష్ణపక్షదోషమున్నా లేకున్న అపురూపంబున కరుడెందిన "కాంత" రూపముదగ్గర సేవలుచేయుటకైన పనికివచ్చునా, ఆసమయమున బాయు చక్రవాకంబులు యీయామె పాలిళ్లు సాపుదనంబునకు బాయకుండిన బుద్ధికి నివ్వెరగంది జోడి బాసిపోవునన నందియమేమి? సాయంసమయము మాకేల మేమిప్పుడే మూయబడుదుమని ఒక్కచోఁ గూడుకొను కమలదళాల నీ కనులు నీ విశాల చంచలనేత్రములకు సరిపోల్పబోవు భావకవుల తెలివితక్కువ బాగావున్న దన్న వారికి నమస్కారము. ఈ మందయాన మందగమనముఁ జూచి యీయామెకంటె మందముగ నడవలేక యీ మందబుద్ధి మందానిలుడు చిందులుఁ ద్రొక్కుచు ముందుబోవుచున్నాడు. విడియున్న యీయామెకు అులఁ జూచి సిగ్గుజెందుచుఁ బోవుచున్న తుమ్మెదలు వయ్యారముగా ఆమె నవ్వుకొనినప్పుడు చూచిన యెంత అల్లరి పాలగునో గదా, యిట్టి కాంత అనగా భావకవి యూహకుమించిన యీ సౌందర్యవతిం జూచి నవీనపురుషులు కళాశాస్త్రీలు చూతురని నాయుద్దేశ్యము. ఆసుందరి ఆసుందరోపవనంబున పాలసంద్రముపై వెల్గుపడినట్లు నాడెందమున కమితానందము గూర్చినది. ఆమె స్థితి గాంచి చింతించితిని. ఆమె అట్లు పోవుచు, ఆననములో వేశినిట్టూర్పొకటి విడిచి ప్రక్కనున్న గోజ్జగింజేరి కొన్నిపూలు గోసి మన్మథబాణంచేభిన్నమైన తనహృదయమున నేమో తలంచి పొంగిపొరలి వచ్చుచున్న దుఃఖమున హా! విధీ! నన్నేటి కిట్లు సృష్టించితివి. ఒక్కయీకున వ్రాయక, లేదా, ఒకరికొకరు నెప్పుడు కౌగిళనుండునట్లు చేయక, యీ వియోగబాధచే కుల్లి కృశించి నశింపజేసితివా. నాయంతరాత్మ నేమిదోష మున్నది. ఛీ! నీజన్మ కాల, నీవును నీకు తగిన సోదరుడును బాగుగా జతపడినారు. నీతండ్రి కృష్ణావతారమున రాధ [illegible]సును వరించి నాడు, అది హంశారూపకమైన ప్రేమగా



జోలు. నాప్రేమమాత్ర మట్టిది కాదంటివా, లేక పెద్దలు చేసినవి పొరపాట్లు చిన్నలు చేసినవితప్పి లని నీ యభిప్రాయమా. "జన్మ జనకంబు లేకలక్షణము లరయ" అన్నట్లు నీతండ్రికి తగినపుత్రులు మీరు. ఆతని రూపము గాంచి గాని, ఆతని గుణమును బట్టిగాని ఆతని ఘనకార్యములు బట్టిగాని నేను ప్రేమించలేదు. నే నెందుల కాతని ప్రేమించి మనస్సిచ్చితినో నాకే తెలియదు. దైవికమైన జ్యోత్స్నాసంపూర్ణము గన్గిన ప్రేమ కారణంబు తెలియదు. నా కితడే భర్త యనిన్నీ దైవమనిన్నీ పెన్నిధియనిన్నీ తలంచితినే. అట్టి నామనోహరుడు నన్నుబాసి యెట్టులున్నాడో! యింతదుఃఖమున నామొఱల్కాలు వినిన నాగరత్నం వీణకు, కోకిల కూతకు, నాయుడుగారి ఫిడేలుకు, చినగురువుగారి హార్మోనియమునకు, నారాయణవ్యాసు గాత్రమునకు నేర్పుట కవతరించిన గాంధర్వస్వరమని నామదికి దోచినది.

ఆలతాపాత్రికుల జూచి మఱల దుఃఖించి నానాథుని నాకాంతరంగిక దైవమును, నొకసారి చూపింతువా లేదా, లేకయున్న యిప్పుడు నిరాశాలతలో రేణువనై సంకల్పసిద్ధిలేని పాపినై చచ్చుచున్నాను, అని అచ్చటనున్న తీవెలన్నియు గుత్తుచేసి అతి సుకుమారమై సువర్ణ

కంఠాభరణములు తగిలించుకొనజాలిన కంఠమున కుచుట్టి ముడివై చి, మఱల నొకసారి హృదయేశ్వరుని తలంచి, తల్లీ! శార్వాణీ! చిన్నతనమాది నిన్ను నమ్మినభక్తురాలి కోర్కెదీర్పలేవని నింద నీపై మోపి చచ్చుచున్నాను. అని ముడిలాగగానే నావరిక్కనే ఒకచో చూచుచుంటిని యీ కఠిన దృశ్యము గాంచినంత నాకనులు పచ్చనై కానరాకున్నవి. అయినా లేనిధైర్యము తెచ్చుకొని పరుగునవేగి ఆగు! ఆగు! అని పల్కితిని గాని యేమిచెప్పెదును? పలుకదు. నాశరీరము కంపించినది యుక్కవజేర్చి, యీమెయెవరు! అయ్యో! అయ్యో! యింతవరకు నాకై పరితపించిన నా 'కాంతయే'హా! కాంతా! నీవనిగ్రహింపనైతిని యీదృశ్యము చూచుటకే యింతవరకూరుకొంటిని. నాకాంత యగుటచేతనే యింతవరకు నాహృదయమున మంటలు బయలుదేరినవి, అయ్యో! నీ కురులు నీవే వంచుకొనదవా లేక యల్లే వుండునా? నీశరీరమునకు యేదయిన మెరుగు బూసెదవా, లేక నా కంటి కల్లగపడునా, యెప్పటికప్పుడే కాటుక దిద్దెదవా లేదా నీకండ్లే అట్లుండునా? హా! కాంతా! నాకై పరితపించి తుతకు నాకొరకు ప్రాణము లర్పించితివా? ఆ దోషము నాదియే గాబోలు, నా కండ్ల యెదుట నేను చూచుచుండగనే అమ్మో భరింపజాల వేగముగా గ్రహించి రావేని ఛండాలుడను నే నుండిన నేమి యుండిన నేమి? నీవు నేను బాసినతోడనే నా మానసము భగ్న మొనర్చితివా?

ఓ చంద్రబింబమా! నా కాంత నన్ను బాసిపోవుచుండ నీసఖులతో నీవు వచ్చి నవ్వుచున్నావా మూర్ఖా! నా కాంతావియోగాంధకారమున నేను మునిగియుండ నన్నాక్షేపించి నా వియోగమును హెచ్చింప నా కెదురగుచున్నావా? నీ పొగరెన్నాళ్ళు? నీకు మోసగింప కృష్ణపక్ష మెదురుచూచుచున్నది లెమ్ము. నా కండ్లయెదుటనే, నేను చూచుచుండగనే, అయ్యో! మాయమై పోతివా! పాపినై నీచావు చూచుటకా యింతవర కూరకొంటిని. ఛీ! నా జన్మ వృథా. నిజముగ నాజన్మ వృథా. మరల "కాంతా" యని పిలుచుట మరువవలెనా! ఆ! యేల యింక జన్మము? నాజన్మ యింక నిల్పవలెనా? ఛీ! పిదప లోకమున కలియుదుమో లేదో యేదీ, ఒకముద్దు, కడసారిముద్దు. అని అమితదుఃఖమున కౌగలించి ముద్దులాడగా 'బాష్పవంచకము' ఆమెపై రాలగా, నా కాంత లేచి, హా! నాథా! యని గట్టిగా కౌగలించుకొని ఒక్కమారు బిగ్గరగా యేడ్చినది. వింత. పరమాద్భుతము. నా కాంత మరల నా కనులపండువగా నావద్ద నున్నది. పూర్వస్మృతి వల్ల యిర్వురము దుఃఖించితిమి. ఆ కౌగలింతలోనే నాభాగ్యము పండి, నా కదృష్టము నిండి కుమార్తె, కూతురు, సుపుత్రిక, డాటర్ (daughter) కాని గప్పున నేలపడి యుంటిని. నేత్రములు విప్పి చూడగా, నేను నిదురించు మంచముపై నేను చదువుచున్న 'నెరజాణ' నాచేతనే యున్నది. కనులు తుడిచి మరల చూతునుగదా, వుపవనము లేదు నా కాంత లేదు ఏదీ! యిప్పుడే చూచిన యీదృశ్యమంతా స్వప్నమేనంటారా!

పన్నిపురం వెంకటతిరుపతిపట్నాయక్.